క్లుప్తంగా

వైభవంగా నర్సింహస్వామి కల్యాణం



తాళిబొట్టు చూపిస్తున్న పండితులు

చివ్వెంల(సూర్యాపేట) : మండల పరిధిలోని ఉండ్రగొండ గ్రామ శివారులో గల గిరిదుర్గంలో వెలిసిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం స్వాతీ నక్షత్రం పురస్కరించుకుని మంగళవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు శ్రీమాన్ ఆరుట్ల రవికుమారచార్యులు, శ్రీమాన్ క్రిష్ణమాచార్యులు మంత్రోచ్ఛరణతో స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి కల్యాణం జరిపించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చకిలం కృష్ణకుమార్, డాక్టర్ రామయ్య, కృష్ణమోహన్, మధుసూదన్‌రావ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మద్దిరాల : గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ రవీందర్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కమిటీ సభ్యులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోని పోలీస్‌స్టేషన్‌లో ఒక జీరాక్స్ కాపీని అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నాగయ్య, సిబ్బంది, కమిటీ సభ్యులు ఉన్నారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలి

మద్దిరాల : మండలంలోని అర్హులైన రైతులు పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏపీఓ గుండు వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

హెచ్‌ఎంల బదిలీ

అర్వపల్లి : మండలంలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో పనిచేసేముగ్గురు హెచ్‌ఎంలు సోమవారం బదిలీ అయ్యారు. అర్వపల్లి జెడ్పీ హెచ్‌ఎస్ హెచ్‌ఎం జెల్లా ప్రసాద్ సూర్యాపేట మండలంలోని బాలెంలకు, జాజిరెడ్డిగూడెం హెచ్‌ఎం కె.తబిత ఎల్కారం పాఠశాలకు, కొమ్మాల జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం బి.బాలు నాయక్ ఇదే మండలంలోని జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంగా బదిలీ అయ్యారు. కాగా మంగళవారం జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంగా బాలునాయక్ బాధ్యతలు స్వీకరించారు. బాలునాయక్ మండల ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారిగా కొనసాగుతున్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని తిరుమలగిరి, వెలిశాల, తొండ జెడ్పీ పాఠశాల హెచ్‌ఎంలు బదిలీ అయ్యారు. తిరుమలగిరి హెచ్‌ఎంగా దామర శ్రీనివాస్, తొండ పాఠశాల హెచ్‌ఎంగా ఐ.శాంతయ్య, వెలిశాల పాఠశాల హెచ్‌ఎంగా డి.అశోక్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వెలిశాల పాఠశాలలో హెచ్‌ఎం అశోక్‌రెడ్డిని ఉపాధ్యాయులు శ్రవణ్‌కుమార్, దస్తగిరి, మల్లయ్య, రామాంజనేయులు, సంతోష్, ఉపేందర్ సన్మానించారు.

అప్పుల కుప్పగా తెలంగాణ



సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

అర్వపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బాషపంగు భాస్కర్ విమర్శించారు. మంగళవారం అర్వపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయభేరి సభతో తెలంగాణలోని నాలుగున్నర కోట్ల మంది ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. విజయభేరి సభను విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు పత్తేపురం విజయకుమార్, ఎండీ.రెహ్మాన్‌అలీ, ఎస్టీ సెల్ నాయకుడు రాజునాయక్, అనుదీప్, రమేష్, రాజు, అనిల్, విజయ్, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓకు సన్మానం



ఎంఈఓ సన్మానంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని జెడ్పీ పాఠశాల హెచ్‌ఎంగా మండల విద్యాధికారి బి.బాలునాయక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. దీంతో అతడిని గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో పీఎస్ హెచ్‌ఎం సాటిక సుధాకర్, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పగిళ్ల సైదులు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు 1150 దరఖాస్తులు

అర్వపల్లి : మండలంలో కొత్తగా ఓటు హక్కు పొందేందుకు 18సంవత్సరాలు నిండిన 1150 మంది యువతీ, యువకులు దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మళ్లీ దరఖాస్తు చేసే అవకాశం లేదని పేర్కొన్నారు.

వాడవాడలా కొలువుదీరిన గణనాథులు



సూర్యాపేట : వినాయక విగ్రహానికి పూజలు చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి కుటుంబ సభ్యులు



తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం

సూర్యాపేట : వినాయక చవితి వేడుకలను పట్టణంలోని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయం ప్రాంగణంలో మట్టి వినాయకుడిని ప్రతిష్టించి మంత్రి జగదీష్‌రెడ్డి సునీత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి తండ్రి గుంటకండ్ల చంద్రారెడ్డి, కుమారుడు వేమన్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఎస్పీ రాజేంద్రప్రసాద్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. గాంధీనగర్‌లో గణేష్ విగ్రహం వద్ద టీఆర్ఎస్ 13వవార్డు అధ్యక్షుడు రఫీ పూజలు చేశారు.

చివ్వెంల(సూర్యాపేట) : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో వెంకటేశ్వర్లుయాదవ్, వెంకన్న ఉన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో వినాయక మండపాల వద్ద అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ స్రవంతి సతీష్‌కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య దంపతులు పూజలు నిర్వహించారు.

అర్వపల్లి : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం గణేష్ నవరోత్సవాల్లో భాగంగా రెండోరోజు గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు.

పెన్‌పహాడ్ : గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో గణేష్ నవరాత్రోత్సవాల్లోను భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించారు.


తుంగతుర్తి : మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను భక్తులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సూర్యాపేట : గణేష్ పూజలో పాల్గొన్న డీఎస్పీ నాగభూషణం దంపతులు



అమెరికా వర్జీనియాలోని తన ఇంట్లో ప్రతిష్ఠించుకున్న గణేశ్ విగ్రహం వద్ద సూర్యాపేటకు చెందిన నలమాస భాస్కర్ కుటుంబ సభ్యులు



సూర్యాపేట : 27వ వార్డులో..



సూర్యాపేట : తాళ్లగడ్డలో వినాయక మండప సెట్టింగ్

వారసత్వ ప్రదేశాల పూర్వ వైభవానికి కృషి

● విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : వారసత్వ ప్రదేశాలకు పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామి ఆలయం, ఆలయం వెలుపల ఉన్న మెట్లబావిని పురావస్తు శాఖ అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. చెన్నకేశవ స్వామి ఆలయం నిర్మాణాలను పరిశీలించిన అధికారులు చెన్నకేశవ స్వామి విగ్రహం క్రీస్తు శకం 16వ శతాబ్దం నాటిదని, మహామండపంలో ఇరువైపులా ఉన్న అల్వార్ విగ్రహాలు, రాతిస్తంభాలతో ఉన్న ముఖమండపం 18వ శతాబ్దం నాటివని మంత్రికి వారు వివరించారు. అనంతరం ఆలయం వెలుపల ఉన్న మెట్లబావిని మంత్రి జగదీశ్‌రెడ్డి పురావస్తుశాఖ అధికారి వెంకట్రామిరెడ్డి, పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈఓ ఈమని శివనాగిరెడ్డితో కలిసి పరిశీలించారు. 18వ శతాబ్దంలో నిర్మించిన మెట్టబావికి 13వ శతాబ్దం నాటి కాకతీయ స్తంభాలు వాడినట్లు తమ పరిశీలనలో తేలినట్లు మంత్రికి వెల్లడించారు. ఈ మండపం ఆగ్నేయభాగంలో దెబ్బతిన్న అంకనాన్ని రాతితోనే పునరుద్ధరించాలని మంత్రి ఆదేశించారు. అనంతరం అతిపురాతనమైన గణపతి విగ్రహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న వారసత్వ కట్టడాలను పునరుద్ధరించి చారిత్రక వైభవాన్ని తిరిగి నెలకొల్పుతానని అన్నారు. మంత్రి వెంట జెడ్పీ వైస్‌చైర్మన్ వెంకటనారాయణగౌడ్, ఎంపీపీ స్వర్ణలత చంద్రారెడ్డి, కొణతం సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరసింహారావు, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్, బ్రహ్మంగౌడ్, మల్లారెడ్డి, నంద్యాల వీరారెడ్డి, తంగేళ్ల మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.



ఆత్మకూర్‌లో మెట్లబావిని పరిశీలిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి, అధికారులు, నాయకులు



రాతి గణపతి విగ్రహాన్ని పరిశీలిస్తున్న మంత్రి, పురావస్తు పరిశోధకుడు శివనాగిరెడ్డి

వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

పెన్‌పహాడ్ : ప్రతిఒక్కరికీ వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అదనపు కలెక్టర్ ప్రియాంక అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళ ఆరోగ్య పథకం కార్యక్రమం ద్వారా మహిళలకు అందిస్తున్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. వైద్య సిబ్బంది సకాలంలో స్పందించి విధుల పట్ల ఆలసత్వం వహించకుండా విధులు నిర్వహించాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో ముచ్చటించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, మండల వైద్యాధికారి స్రవంతి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

ధర్నాను జయప్రదం చేయాలి

ఆత్మకూర్ (ఎస్) : హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 22న నిర్వహించనున్న 'హలో గీతన్న చలో హైదరాబాద్' మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు కోరారు. మంగళవారం మండలంలో పర్యటించి ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అబ్బగాని భిక్షం, ఉయ్యాల నాగేష్, జేరిపోతుల కృష్ణ, బట్టిపల్లి నాగమల్లయ్య, తండా రమేష్, బోడ సైదులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు నోముల వెంకన్న, బెల్లంకొండ ఇస్తారి, వెంకన్న, రామస్వామి పాల్గొన్నారు.

అవినీతి పాలనకు చరమగీతం పాడాలి

నూతనకల్ : రాష్ట్రంలో కేసీఆర్ అవినీతి కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డు ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డుల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించి పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అవినీతికి పెద్దపీట వేసిందని, సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఆత్మబలిదానాలకు చలించిపోయిన యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఇచ్చిన ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ అబద్ధాల ప్రభుత్వం నడుస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పథకాల అవశ్యకతను ప్రతిఒక్కరికీ తెలిపి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం హరిజన కాలనీలో ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ బాలలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మహిళా జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతమ్, గుడిపాటి నర్సయ్య, బాషపంగు భాస్కర్, మందుల సామేల్, అన్నెపర్తి జ్ఞానసుందర్, సూరారపు కృష్ణవేణి, నాగిరెడ్డి మమత, తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, మహేశ్వరం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి



తిరుమలగిరి (తుంగతుర్తి) : వెలిశాలలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నాగారం : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని హెచ్‌ఎం వి.మల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వెలిశాల జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జి.అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల సందర్భంగా విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సీహెచ్.సోమయ్య, ఉపాధ్యాయులు శ్రవణ్‌కుమార్, మల్లయ్య, సంతోష్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, చందుపట్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో హెచ్‌ఎం యాస మల్లారెడ్డి, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌లు ఇంతియాజ్‌ఖాతూన్, కస్తూరి రాణి శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ బోనగిరి సీతరాములు, పంచాయతీ కార్యదర్శి తరుణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి

పెన్‌పహాడ్ : ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన జన ఆరోగ్య సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. ఆస్పత్రి అభివృద్ధి నిధులతో ఆస్పత్రి ఆవరణంలో మరుగుదొడ్లు, వేయిటింగ్ హాల్ ఫర్నీచర్, పైప్‌లైన్‌ల మరమ్మతులు, విద్యుత్ మరమ్మతులు తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, వైద్యాధికారి స్రవంతి, ఎంపీఓ నరేష్, ఎంఈఓ నకిరేకంటి రవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం

సమస్యలు పరిష్కరించుకోవాలి

సూర్యాపేట : పెన్షనర్లు సమష్టిగా ఉండి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉప సహాయ కార్యదర్శి పి.సీతారాం అన్నారు. మంగళవారం పట్టణంలోని బ్రహ్మణ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు పెన్షనర్లకు జీవన సాఫల్య పురస్కారాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. క్యాష్‌లెస్ హెల్త్‌కార్డులు ఇవ్వడంతో పాటు పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్దెల్లి మల్లయ్య దంపతులను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి సోమయ్య, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సోమయ్య, ఉపాధ్యక్షులు మల్లు వెంకట్ రాంరెడ్డి, మన్నె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

పెన్‌పహాడ్ : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టల మల్లేష్ మాట్లాడుతూ.. మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణ సాధన కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించినప్పటికీ పాలకులు ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టలేదని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అమలు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు ఒగ్గు ప్రవీణ్, గుగ్గిళ్ల శాంసంగ్, సురేష్, అరవింద్, నాగేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల(సూర్యాపేట) : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం కొనసాగింది. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు ఎర్ర వీరస్వామి మాదిగ, మండల ఇన్‌చార్జ్ చెరుకుపల్లి సతీష్, రాజు, జానకిరాములు, జానీ, సతీష్, గంగాధర్, వెంకటేష్, మహేందర్, దుర్గాప్రసాద్, రాము తదితరులు పాల్గొన్నారు.

భానుపురి (సూర్యాపేట) : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీల ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం 11వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా మాజీ ఐఎంఏ అధ్యక్షుడు, ప్రముఖ డాక్టర్ ఊర రాంమూర్తియాదవ్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ బిల్లును ఆమోదించి ఇచ్చిన మాట నిలుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తాటిపాముల నవీన్, పట్టణ అధ్యక్షుడు బొజ్జ వెంకన్న, చింతలపాటి చిన శ్రీరాములు, దైద వెంకన్న, దాసరి వెంకన్న, చెరుకుపల్లి అర్జున్, మిద్దె శ్రవణ్‌కుమార్, చిలక మహేష్, గ్యార కనకయ్య, మిద్దె నాగయ్య, చింత వినయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాల్వాయి పరుశరాములు కోరారు. మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏబీసీడీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ నేడు మాట తప్పిందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి బిల్లును ఆమోదింపజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గంగాదరి లక్ష్మీకాంత్, నకిరేకంటి వీరబాబు, మధుసూదన్, మనోజ్, గోవర్ధన్, కిరణ్, రాజేష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకుడు చింతలపాటి చిన శ్రీరాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, వీహెచ్‌పీఎస్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కొండగడ్పుల శ్రీనివాస్, ఖాసీం, బాలయ్య, శ్రీనివాస్, అంజయ్య, గంగరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



భానుపురి (సూర్యాపేట) : దీక్షకు మద్దతు తెలుపుతున్న డాక్టర్ రామ్మూర్తియాదవ్



నూతనకల్ : దీక్షలో పాల్గొన్న నాయకులు

ప్లీజ్ ఇక్కడే ఉండాలి సార్..

అర్వపల్లి: అర్వపల్లి జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడిగా 9 ఏళ్లపాటు పనిచేసి బదిలీపై వెళుతున్న హెచ్‌ఎం జెల్లా ప్రసాద్‌ను మంగళవారం ఆ పాఠశాలలోని 400మంది విద్యార్థులు ప్లీజ్ ఇక్కడే ఉండాలి సార్ ... మమ్ముల్ని వదిలి వెళ్లొద్దు అంటూ ఆప్యాయంగా వేడుకున్నారు. పాఠశాల నుంచి వెళుతున్న హెచ్‌ఎంను చూసి విద్యార్థులు పరుగులు తీసుకుంటూ ఆయన వద్దకు వెళ్లి కొద్దిసేపు బ్రతిమిలాడారు. మా పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషిచేశారని, ప్రతి ఏటా టెన్త్ ఫలితాల్లో వందకు వంద శాతం సాధించడం మీవల్లే సాధ్యమైందంటూ సార్‌ను చుట్టుముట్టి కొంతమంది పిల్లలు కంటతడి పెట్టారు. బదిలీల్లో భాగంగా వెళుతున్నాని, తాను ఉన్నా లేకున్నా గతంలో మాదిరిగానే బాగా చదువుకొని వ ంద శాతం ఫలితాలు సాధించాలని పిల్లలకు నచ్చచె ప్పి వెళ్లారు. సూర్యాపేట మండలం బాలెంల జడ్పీహెచ్‌ఎస్‌కు బదిలీపై వెళ్తున్న ప్రసాద్‌కు ఉపాధ్యాయులు వీడ్కోలు పలుకుతూ భావోద్వేగానికి గురయ్యారు.



హెచ్‌ఎం ప్రసాద్‌కు వీడ్కోలు పలుకుతున్న విద్యార్థులు

న్యాయవాదుల విధుల బహిష్కరణ

చివ్వెంల(సూర్యాపేట) : సూర్యాపేట పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది మాంద్ర మల్లయ్య ఇంటిపై దాడి చేసి అతడి భార్యను గాయపర్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సూర్యాపేట బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయవాదులపై దాడులను అరికట్టేందుకు న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షుడు గొండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి పోలేబోయిన నర్సయ్యయాదవ్, ఉపాధ్యక్షుడు కంచర్ల సతీష్‌కుమార్, జాయింట్ సెక్రటరీ రాంపాక ఉప్పలయ్య, కోశాధికారి రాచకొండ యాదగిరి, లైబ్రరియన్ కోణం రఘురామయ్య, గేమ్స్ కల్చరల్ సెక్రటరీ రంజిత్‌కుమార్, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

నూతనకల్ : మండలంలోని మాచనపల్లి గ్రామంలో మంగళవారం విద్యుదాఘాతానికి గురై ఓ ఎద్దు మృతి చెందింది. గ్రామానికి చెందిన ఉప్పుల ఎర్రయ్య ఎద్దులు తన వ్యవసాయ భూమిలో మేపుతుండగా అవి వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్‌వైర్‌కు తగలడంతో ఓ ఎద్దు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని బాధితుడు వాపోయాడు.

విద్యార్థులకు గ్లాసుల పంపిణీ

మద్దిరాల : మండలంలోని చిననెమిలా జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రతి రోజు అందించే రాగి జావను తాగడానికి విద్యార్థులకు అవసరమైన గ్లాసులను పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ప్రదీప్‌కుమార్ మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శివయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అబద్ధపు హామీలను ప్రజలు నమ్మొద్దు

తుంగతుర్తి : తుక్కుగూడ సభలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు అబద్ధపు హామీలను ప్రజలు నమ్మొద్దని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట శ్రీనివాస్, దుర్గయ్య, వెంకన్న, సైదులు తదితరులు ఉన్నారు.

మహిళలకు 33శాతం రిజర్వేషన్ కవిత పోరాట ఫలితమే

పెన్‌పహాడ్ : పార్లమెంట్ సమావేశంలో చట్టసభలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు కేంద్ర కేబినేట్ ఆమోదం తెల్పడం ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితమేనని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి మహిళలందరూ అండగా ఉండి భారత రాజకీయాల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మహిళలపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించడం హర్షణీయం

నాగారం : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం హర్షణీయమని స్థానిక ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితంగానే చట్టసభల్లో మహిళా సాధికారత బిల్లు ఆమోదం పొందిందన్నారు.